# తెల్లవారుజామునే ఇంటి తలుపు తట్టి పింఛన్ పంపిణీ

- కూటమి ప్రభుత్వంలో పేదల ముంగిటకే పింఛన్..
- ప్రజల ఆశీస్సులే మాకు కొండంత బలం బీటెక్ రవి





పులివెందుల కదిలించే వార్త మే 1

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్ లైన్ లో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి స్వయంగా పాల్గొని, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూకూటమి ప్రభుత్వంలో ప్రతి నెల 1వ తేదీ వచ్చిందంటే చాలు, మన అవ్వాతాతలకు, దివ్యాంగులకు అది ఒక పండుగ రోజు అని కొనియాడారు. గతంలో పింఛన్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తెల్లవారుజామునే ఇంటి తలుపు తట్టి పింఛన్ సొమ్మును చేతిలో పెడుతుంటే వృద్ధుల మోములో ఆనందం తాండవిస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. వృద్ధులు, వికలాంగుల ముఖాల్లో కనిపిస్తున్న ఈ చిరునవ్వే ప్రభుత్వానికి నిజమైన ఆశీర్వాదమని బీటెక్ రవి పేర్కొన్నారు. సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఆయన, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడటమే తమ బాధ్యతని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మే డే గుర్తుగా జెండా ఎగరవేసిన సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు సలీమ



పులివెందుల కదిలించే వార్త మే 1 పనిచేసే కార్మికులు 12గంటల పని విధానానికి వ్యతిరేకంగా నినాదిస్తూ 8గంటల పని విధానాన్ని కోసం పోరాటం చేసిన పొందిన రోజే మే డే,మే డే గుర్తుగా నేడు పులివెందుల పట్టణంలోని గఫూర్ డ్రైవింగ్ స్కూల్ నందు సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు జెండాను జిల్లా కమిటీ సభ్యురాలు సలీమా ఎగరవేసి,కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి,కార్మికుల వ్యతిరేక లేబర్ కోడ్ లో రద్దు పరచాలంటు నినాదాలు చేశారు.అనంతరం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గఫూర్ మాట్లాడుతూ అమెరికాలోని చికాకో నగరంలో కార్మికులుగా పనిచేస్తున్న వారిని పెట్టుబడుదారులైన కాంట్రాక్టర్లు శ్రమ దోపిడీకి పాలపడుతున్న సమయంలో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా నినదిస్తూ అక్కడ ఉన్న కార్మికులందరూ పోరాటాన్ని ప్రారంభించి పెట్టుబడిదారులకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సుదీర్ఘంగా పోరాటం చేసి తమ హక్కులకై నినాదిస్తూ 8గంటల పని విధానాన్ని పొందిన రోజే మే డే,మే డే సందర్భంగా భారతదేశంలో ఉన్న కార్మికులందరికీ సిఐటియు తరఫున మే డే శుభాకాంక్షలు,భారతదేశంలో ఏ ఉద్యోగం చేసే వ్యక్తి అయినా కూడా కార్మికుడితో సమానం తమ పని గంటల విధానం పనిచేసే కార్మికుల పని గంటలు విధానం ఒకేలా ఉంటాయి చేసే పని మారుతుంది తప్ప పనిగంటల విధానం మారదు.భారతదేశంలో నూతనంగా కార్మికుల పనిగంటలు మరియు వారి హక్కులకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న లేబర్ చట్టాలు హక్కులను హరించేలా ఉన్నాయి.కావున వాటికి వ్యతిరేకంగా అందరూ పోరాటం చేసి తమ హక్కులను సాధించుకున్నప్పుడే భారత దేశంలో జరుపుకుంటున్న మే డేకు అసలైన కార్మికుల మేడేగా మనం చెప్పుకోవడానికి గుర్తుగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం సీఐటీయూ అనుబంధం సంఘాలైన ఎలక్ట్రీషియన్ సంఘం నాయకులు అమర్, గ్రామ సేవకుల సంఘం నాయకుడు బయన్న,అంగన్వాడి సంఘం నాయకురాలు సుధా,సుజాత,పద్మ,బిందు,కృషిదా,కిరణ్మయి,చంద్రకళ,దుర్గా పాల్గొన్నారు..

# పులివెందులను ఆదర్శమున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

- ప్రజల ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు
- పెండింగ్ పనుల మరమ్మతులకు 10 కోట్ల రూపాయలతో యుద్ధప్రతిపాదికన పనులు పూర్తి చేస్తాం.
- పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి





పులివెందుల కదిలించే వార్త మే 1

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పేదలు మరియు వృద్ధులకు ఒకటో తేదీ ఒక పండుగలా మారింది. ఎన్నికల సమయంలో మేమిచ్చిన హామీ ప్రకారం పింఛనును 3,000 నుండి 4,000 రూపాయలకు పెంచడం జరిగింది. ఒకటో తేదీ ఆదివారం లేదా సెలవు దినం వచ్చినా సరే, ముందస్తుగానే పింఛను సొమ్మును లబ్ధిదారుల ఇంటి వద్దకే అందిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తమైనప్పటికీ, ఇచ్చిన మాట కోసం ఎక్కడా రాజీ పడకుండా పింఛన్ల పంపిణీని సకాలంలో చేపడుతున్నాం.ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గం నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రాతినిధ్యం వహించినప్పటికీ, ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉండటం దురదృష్టకరం. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికీ కుళాయి ఇచ్చే పథకాన్ని మరో 15 రోజుల్లో పూర్తి చేయనున్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి దీనికి శంకుస్థాపన చేసే అవకాశం ఉంది. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులు, రోడ్ల మరమ్మతుల కోసం 10 కోట్ల రూపాయల జనరల్ ఫండ్స్ విడుదల చేసి యుద్ధప్రతిపాదికన పనులు పూర్తి చేస్తాం. ప్రజల ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి, 24 గంటల్లోనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం. పులివెందులను ఒక అందమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కరుణించి కాపాడమ్మా చౌడేశ్వరి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

పులివెందుల కదిలించే వార్త మే 1

పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి కరుణించి కాపాడమ్మా చౌడేశ్వరి అంటూ విశేష పూజలు నిర్వహించారు. శుక్రవారము పౌర్ణమి పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు విశేష పూల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు .ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు..ఈరోజు లక్ష్మీ పౌర్ణమి సందర్భముగా రాత్రి వెన్నెల వెలుగులలో అమ్మవారి ఆలయ ప్రాకారోత్సవము వైభవంగా జరిగినది.ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతి శుక్ర,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర వడిబయ్యము,కుంకుమార్చన,బోనాలు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు.ప్రత్యేకించి ఆది,మంగళ,శుక్రవారములు,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి 108 ప్రదక్షిణములు చేసి నమస్కరించిన యెడల కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అపారమైనటువంటి నమ్మకము. ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామ స్మరణతో మార్మోగాయి.అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి అల్పాహారం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు



# మహానాడు నిర్వహణకు స్థలాల పరిశీలన

- శాసనమండలి సభ్యులు జోనల్ కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త మే 1

నెల్లూరు జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'మహానాడు' కార్యక్రమానికి సంబంధించి అనువైన వేదికను ఎంపిక చేసేందుకు శుక్రవారం ఉన్నత స్థాయి నేతల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించింది. శాసనమండలి సభ్యులు జోనల్ కోఆర్డినేటర్ ఒ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిలి ఇతర ప్రముఖ నాయకులతో కలిసి జిల్లాలోని రెండు ప్రధాన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.కోవూరు నియోజకవర్గం: కిసాన్ సెజ్ సమీపంలోని స్థలం,నెల్లూరు రూరల్ నియోజక వర్గం: జాతీయ రహదారి పక్కన ఉన్న సాక్షి కార్యాలయం సమీపంలోని ప్రాంగణం ను పరిశీలించారు.ఈ పరిశీలన కార్యక్రమంలోజోనల్ కోఆర్డినేటర్ ఒ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డితో పాటు సి ఎమ్ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ శ్రీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు , రాష్ట్ర మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి , నారాయణ , నెల్లూరు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, నెల్లూరు ఎంపీ



వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ శ్రీ అజీజ్ , రూప్ కుమార్ యాదవ్ , కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. మహానాడు నిర్వహణకు అవసరమైన విస్తీర్ణం, రవాణా సౌకర్యాలు, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు, ప్రజల రాకపోకలకు అనువైన పరిస్థితులు వంటి అంశాలను అధికారులు, నాయకులు సమగ్రంగా పరిశీలించారు. త్వరలోనే తుది



స్థలాన్ని నిర్ణయించి మహానాడు ఏర్పాట్లను వేగవంతం చేస్తామని తెలిపారు.మహానాడును పార్టీ చరిత్రలోనే చిరస్మరణీయంగా నిలిచేలా, అత్యంత భారీ స్థాయిలో నిర్వహించేందుకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళు న్నట్లు ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# వందల ఎకరాల్లో అరటి పంట నేలమట్టమైట్టం

- నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు



లింగాల కదిలించే వార్త మే 1 వర్షం కారణంగా వందల ఎకరాలలో అరటి పంట నేలమట్టం అయిందని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితేలింగాల మండల పరిధిలోనిగుణకన పల్లి, రామట్లపల్లిచిన్నకుడాల,మురారిచింతలతోపాటు పలు గ్రామాల్లో గురువారం రాత్రి వీచిన ఈదురు గాలులకు గ్రామాల్లోని వందల ఎకరాల్లో అరటి పంటనేలమట్టమైనట్లుతెలుస్తోంది . ఉద్యానవన శాఖ అధికారులు గురువారం రాత్రి వీచిన గాలులకు నేలమట్టమైన అరటి పంటలను వెంటనే పరిశీలించి ప్రాథమిక అంచనాలు తయారుచేసి నివేదికలను ప్రభుత్వానికి పంపించి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది రైతులు కోరుతున్నారు. చేతికొచ్చిన పంట ఈ విధంగా నేలమట్టం కావడం పట్ల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పత్తి పంటల పరిశీలన రసం పీల్చు పురుగు నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన

- మండల వ్యవసాయాధికారి జిపి ఓబులేసు ఆధ్వర్యంలో



వేముల కదిలించే వార్త మే 01:

మండల వ్యవసాయాధికారి జిపి ఓబులేసు ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని గొల్లల గూడూరు,చాగలేరు గ్రామాల్లో పత్తి పంటను పరిశీలించారు. ప్రస్తుతం పత్తి పంటలో రసం పీల్చు పురుగులు, మెగ్నీషియం దాతు లోపం వల్ల నష్టం కలుగజేస్తున్నట్లు గమనించామని చెప్పారు. రసం పీల్చు పురుగుల నివారణ చర్యల గురించి జిపి ఓబులేసు రైతులకు వివరించారు. పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా గులాబీ రంగు పురుగు నివారణకు గొల్లల గూడూరు,చాగలేరు గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఎకరానికి 10 లింగాకర్మక బుట్టలు, 10,000 పీపీఎం గాడత వేప నూనె, 400 మి.లీప్రోఫినోపాస్, 400 మి.లీ. క్లోరో పైరిఫాస్, 500 మి.లీ. క్లొరాత్ర నిలిప్రాల్, 60 మి.లీ. లాండ సహలాత్రిన్ వాడమని తెలిపారు. అనంతరం ఎకరానికి 10 లింగాకర్షక బుట్టలు పత్తి పంటలో ఎలా పెట్టుకోవాలో రైతులకు అవగాహన కల్పించారు.వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించడం వల్ల ఖర్చు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పేదల సేవలో - ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ




లింగాల కదిలించే వార్త మే 1



లింగాల మండలం రామాపురం గ్రామంలో "పేదల సేవలో - ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేరుగా ఉపాధి హామీ కూలీలకు పనిచేసే చోటకి వెళ్లి పెన్షన్ పంపిణి చేసిన లింగాల మండల నీటిసంఘము అధ్యక్షులు దేవిరెడ్డి గురివిరెడ్డి, మండల టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బద్దెల రామక్రిష్ణ రెడ్డి.తదనంతరం ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణి చేయడం జరిగింది. కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ రవికుమార్, గ్రామ టీడీపీ కార్యకర్తలు రాఘవ రెడ్డి, భరత్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవిరెడ్డి గురివిరెడ్డి మాట్లాడుతూ పేదల జీవన భద్రతను బలోపేతం చేయడం, వారికి సామాజిక గౌరవం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



సింహాద్రిపురం కదిలించే వార్త మే 1

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని విద్యుత్ శాఖ డీఈఈ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి సింహాద్రిపురం సబ్ స్టేషన్ లో లైన్ మెన్ వేణుగోపాల్ పదవి విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈ ఈ మాట్లాడుతూ వేణుగోపాల్ విధినిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అందరి ఆదరాభిమానాలను పొందారున్నారు. పదవీ విరమణ పొందిన వేణుగోపాల్ మాట్లాడుతూ అందరి సహకారంతోనే విధి నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం వేణుగోపాల్ దంపతులను సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ పులివెందుల రూరల్ ఏ డి ఈ జయ సుధాకర్ రెడ్డి, ఏఈ దినేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# సాగునీటి సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు

- రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించడమే మా ప్రథమ ప్రాధాన్యత
- తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

పులివెందుల కదిలించే వార్త మే 1

పులివెందులలో సాగునీటి వ్యవస్థకు సంబంధించి ఉన్న సమస్యలను పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూకోమన్నుతల, వెలిదండ్ల పంప్ హౌస్‌లలో ఉన్న మోటార్ల మరమ్మతుల కోసం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి అడిగిన వెంటనే కడపజిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ 16 లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఒక వారం లేదా పది రోజుల్లో ఈ మరమ్మతులు పూర్తి చేసి, సాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటాము. అలాగే, రాంనున్నతల పల్లె పంప్ హౌస్‌లో దొంగతనం జరిగిన వస్తువులను మళ్ళీ అమర్చి, దాన్ని కూడా త్వరలోనే ప్రారంభిస్తాము. గుణకనపల్లె పంప్ హౌస్ పనులను పర్యవేక్షించాం. అది వ్యక్తిగత కారణాల వల్ల గతంలో నిలిచిపోయింది, కానీ ఇప్పుడు ఆ పనులను పూర్తి చేసి డిపార్ట్‌మెంట్‌కు అప్పగించనున్నాం. ముబ్బుచింతలపల్లిలో గతంలో తరలించిన మోటార్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి, 15 రోజుల్లో నీటి సరఫరాను పునరుద్ధరిస్తాం. రాచకుంటపల్లిలో ఇప్పటికే ఒక మోటార్ ఏర్పాటు చేశాం, మిగిలిన ఆరు మోటార్లను కూడా మరమ్మతులకు పంపించాం. పిబిసి కాలువలో గతంలో జరిగిన మట్టి పనుల లోపం వల్ల నీటి ప్రవాహం ఆలస్యం అవుతోంది. దాన్ని



సరిదిద్ది అలవలపాడు, వేంపల్లి, మొగమేరు ద్వారా రామిరెడ్డిపల్లి రైతులకు నీరు అందించడానికి ప్రయత్నిస్తున్నాం. ఎంపీ రాజకీయ లబ్ధి కోసమే విమర్శలు చేస్తున్నారు కానీ, రైతు సమస్యల పరిష్కారానికి గతంలో వారు అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేదు. ప్రస్తుతం వేసవి కాలం కావడం, అరటిసాగు పెరగడం వల్ల నీటి డిమాండ్ పెరిగింది. మేము ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరించి రైతులకు అండగా ఉంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ అమర్ నాథ్ యాదవ్,ఓబులరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా ఉంటాం

- దేశ ఆర్థిక అభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిది
- భవన నిర్మాణ కార్మికులకు నూతన బట్టలు పంపిణీ చేసిన అర్బన్ సిఐ శ్రీరామ్



పులివెందుల కదిలించే వార్త మే 1

కార్మికులకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే వారికి అండగా నిలుస్తామని పులివెందుల అర్బన్ సీఐ శ్రీరాం వెల్లడించారు. మేడే సందర్భంగా స్వతంత్ర శాస్త్రవేత్త,డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రామిశెట్టి శివశంకర్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు నూతన బట్టల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎంపీడీఓ కృష్ణమూర్తి , మారుతీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి డాక్టర్ చక్రపాణి, ఏ ఓ రామాంజినేయ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టేట్ సెక్రెటరీ అల్లం రంగనాయకులురాయల్, భవన నిర్మాణ



కార్మికుల సంఘం మాజీ అధ్యక్షుడు ఆలమూరు పెద్ద వీరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ శ్రీరామ్ మాట్లాడుతూ నా మిత్రుడు స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ రామిశెట్టి శివశంకర్ ( డాక్టర్ ఆర్ఎస్ఎస్) ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ఆయన సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ఎస్ఎస్ మాట్లాడుతూ పారిశ్రామిక యుగం తర్వాత అతి పెద్ద మార్పు మే డే అని, 8 గంటల పని దినం, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు, పనికి తగ్గ వేతనం వంటి వాటి కోసం పోరాడి విజయం సాధించిన రోజు మే డే అన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిది అని పేర్కొన్నారు. సమాజంలో పని ప్రదేశాలలో ఇతరులతో వ్యవహరించేటప్పుడు గౌరవప్రదంగా, సభ్యతతో ప్రవర్తించడం వల్ల వ్యక్తిగత సంబంధాలు మెరుగుపరచడమే కాకుండా, సమాజంలో మన విలువను పెంచుతాయి అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు పెద్ద వీరయ్యను సన్మానించారు. మహిళ కార్మికులు భవన నిర్మాణ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రణీత్ రాయల్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను సత్కరించిన తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త మే 1

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు వేంపల్లి గ్రామ పంచాయతీకి చెందిన శాంతి కుమారి,కుమార్ అను పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ కార్మికుని స్వేదం వెలకట్టలేనిది అన్నారు. మానవ నాగరికత ప్రస్థానం అంతా కార్మికుల కష్టంతోనే జరిగింది అన్నారు. పారిశుధ్య కార్మికులు చేసే సేవ తల్లి చేసే సేవ కంటే ఎక్కువ అన్నారు. కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,బండారు వెంకటేశు, వేమారాజ, బద్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.



## గౌతమ బుద్ధుని బోధనలు నేటి సమాజానికి అవసరం.

బౌద్ధ మత స్థాపకుడు అయిన గౌతమ బుద్ధుని బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు బుద్ధ పూర్ణిమ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వైశాఖ పౌర్ణమి నాడు గౌతమ బుద్ధుని జననం, జ్ఞానోదయం, నిర్వాణం జరిగాయని,అందువల్ల వైశాక పూర్ణిమకు ప్రత్యేకత ఉందని, దీనిని బుద్ధ పూర్ణిమ అంటారని అన్నారు. మానవుని దుఃఖానికి మూల కారణం కోరికలని, కోరికలను నివారించడం ద్వారా దుఃఖాన్ని నివారించవచ్చునని,కోరికలను అష్టాంగ మార్గాన్ని అనుసరించడం ద్వారా నివారించవచ్చునని గౌతమ బుద్ధుడు బోధించాడు. బుద్ధుని బోధనలైన శాంతి, అహింస, సమతుల్య జీవన మార్గాలు అన్ని కాలాలకు, అన్ని ప్రాంతాలకు,అందరికీ వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి అలివేలమ్మ, కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, ధ్రువ కుమార్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేష్,,బద్రి వేమా రాజా, తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి స్మారకార్థం దివ్యాంగుల శిక్షణా కేంద్రానికి ఆర్థిక సాయం.

- ఉత్తమ ఉద్యోగిగా విశేష సేవలు అందించిన మువ్వా చిన్న సుబ్బరాయుడు చిరస్మరణీయుడు.



పులివెందుల కదిలించే వార్త మే 1


సహృదయుడు, స్నేహశీలి, కార్యదక్షుడిగా, ఉత్తమ ఉద్యోగిగా, కడప జిల్లాపరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా తన ఉద్యోగ జీవితంలో ప్రజలకు విశేషసేవలశీదించి, అటు కుటుం బానికి, ఇటుఉద్యో గజీవితానికి వందశాతం న్యాయం చేకూర్చి, అందరి ఆదరాభి మానాలు చూరగొన్న మువ్వా చిన్న సుబ్బరాయుడు చిరస్మరణీయుడని, ఆయన సేవాతత్ప రతను పుణికి పుచ్చు కున్న వారి కుమారుడు మువ్వా ఓంప్రకాష్ తన తండ్రి వర్ధంతి సందర్భం గా దివ్యాంగుల శిక్షణా కేంద్రానికి చిరుసాయమందించి చేయూ తనివ్వడం అభినందనీయమని, మువ్వా కుటుంబసభ్యుల సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శమని వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలోని ప్రముఖ పాత్రికేయుడు ఓంప్రకాష్ తండ్రి మువ్వా చిన్నసుబ్బరాయుడు 20వ వర్ధంతిని పురస్కరించుకొని, స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో దివ్యాంగులు, మువ్వా కుటుంబ సభ్యులు ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని రెండు



నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈసందర్భంగా దివ్యాంగుల శిక్షణా కేంద్రానికి ఓంప్రకాష్ ఆర్థిక సాయం అందించారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జర్నలిస్ట్ మువ్వా ఓంప్రకాష్, టైలరింగ్ సెంటర్ ట్రైనింగ్ టీచర్ మల్లీశ్వరి, శిక్షణార్థులు శివాజీ రాజారెడ్డి, ప్రభాస్, రమణమ్మ, సోనీ, ప్రమీల, నాగలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి గాలులకు అరటి రైతులకు లక్షల్లో నష్టం

- రెండు ఎకరాల్లో పంట నాశనం - రూ.2లక్షల మేర నష్టపోయానని రైతు ముని యాదవ్ ఆవేదన
- ఉద్యానవన శాఖ అసిస్టెంట్ యువ తేజ క్షేత్రస్థాయిలో పరిశీలన



లింగాల కదిలించే వార్త మే 01

లింగాల మండల పరిధిలోని రామట్లపల్లి, చిన్నకుడాల, గుణకనపల్లి, మురారిచింతల, తో పాటు పలు గ్రామాల్లో గురువారం రాత్రి వీచిన ఈదురు గాలులకు వందల ఎకరాల్లో అరటి పంట నేలమట్టమైంది. ఉద్యానవన శాఖ అసిస్టెంట్ యువ తేజ శుక్రవారం నేలమట్టమైన అరటి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతు ముని యాదవ్, మాట్లాడుతూ తాను రెండు ఎకరాల్లో అరటి సాగు చేయగా, గురువారం రాత్రి కురిసిన ఈదురు గాలులు, అకాల వర్షానికి సుమారు రూ.2లక్షల వరకు నష్టం వాటిల్లిందని వాపోయారు. తనలాగే మండలంలో చాలామంది రైతులు సాగు చేసిన అరటి తోటలు పూర్తిగా నేలకు ఒరిగాయని ఆయన తెలిపారు. కాపు దశలో ఉన్న పంట నాశనం కావడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నష్టపోయిన పంటలకు వెంటనే ప్రాథమిక అంచనాలు తయారు చేసి నివేదికలను ప్రభుత్వానికి పంపించాలని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా అధికారులు కృషి చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## పదిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు

- వై జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి



సింహాద్రిపురం కదిలించే వార్త మే 1

పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నంద్యాలంపల్లి కు చెందిన వై జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎర్ర నాగు శ్రీధర్ రెడ్డి అభినందనలు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మంచి మార్కులు సాధించార న్నారు. త్వరలోనే ప్రతి పాఠశాలలోని ప్రథమ, ద్వితీయ, తృతీయ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేస్తా మన్నారు. ఈ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

# భర్త పింఛన్ భార్యకు బదిలీ



తొండూరు కదిలించే వార్త మే 01 :

తొండూరుమండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది సత్వర సేవలు అందించారు. గ్రామానికి చెందిన వెన్నుపూస అశ్వర్థ రెడ్డి వృద్ధుడు ఇటీవల మరణించగా,ఆయన పేరుపై వస్తున్న వృద్ధాప్య పింఛన్‌ను వెంటనే భార్య వెన్నుపూస పుల్లమ్మ పేరుపైకి బదిలీ చేసి వితంతు పింఛన్‌గా మంజూరు చేశారు. శుక్రవారం 1వ తేదీ కావడంతో సచివాలయ సిబ్బంది సదరు వితంతు మహిళ ఇంటికి స్వయంగా వెళ్లి బయోమెట్రిక్ ద్వారా 4,000 నగదు పింఛన్ అందజేశారు. భర్త మరణించిన బాధలో ఉన్న ఆ మహిళకు నెలలో పింఛన్ అందడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని తేజశ్వనికి 585 మార్కులతో టాపర్



వేముల కదిలించే వార్తమే 01: గురువారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో వేముల ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని కుదుముల తేజశ్వని మండల టాపర్‌గా నిలిచి సత్తా చాటింది . 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించి గొందిపల్లి గ్రామానికే గర్వకారణంగా నిలిచింది . సింధు భైరవి మండల సెకండ్ టాపర్‌గా 600 మార్కులకు గాను 579 మార్కులు సాధించి వేల్పుల గ్రామానికే గర్వకారణంగా నిలిచింది. వేముల గ్రామంలో నివాసం ఉంటున్న కుదుముల సుబ్బారెడ్డి , వెంకట లక్షుమ్మ దంపతుల కుమార్తె తేజశ్వని మొదటి నుంచి చదువులో ప్రతిభ కనబరుస్తూ వస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివి మండల టాపర్‌గా నిలవడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. "మా అమ్మాయి పట్టుదల,ఉపాధ్యాయుల కృషి వల్లే ఈ ఫలితం వచ్చింది. చాలా సంతోషంగా ఉంది"అని తల్లితండ్రులు తెలిపారు. ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు కూడా టాప్ ర్యాంక్‌లు సాధించగలరని నిరూపించింది " అని హెచ్ఎం అభినందించారు. తేజశ్వని సాధించిన విజయం పట్ల గ్రామస్తులు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం శ్రీనివాస ప్రభంజనం.

- శ్రీనివాస స్కూల్ అధినేత కేశవులు.



వేంపల్లె కదిలించే వార్త మే 1 స్థానిక శ్రీనివాస హై స్కూల్ రాష్ట్ర స్థాయిలో వంద శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల సరసన సగర్వంగా నిలిచిందని పాఠశాల నిర్వహణ కేశవులు తెలియజేశారు. సర్వసాధారణమైన గ్రామీణ రైతు బిడ్డలు పదవ తరగతి పరీక్ష ఫలితాల ప్రభంజనం సృష్టించారు. కే.వర్షిత 587,సి.పర్ణిక 574, కే.పూజిత565, సి. నికిత 550, కే.చిన్నఓబయ్య547, సి.గౌతం520,ఏ. గణేష్ రెడ్డి504,ఎస్. తాహిరున్ 500 మార్కులు సాధించారు. ఇందుకు సహకరించిన తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు. విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్సిపాలిటీ లో రెగ్యులర్ ఇంజనీర్ అధికారులను నియమించాలి

**- మున్సిపాలిటీ కి ఒక్క రూపాయి నిధులు కూడా ఇచ్చిన పాపాన పోలేదు**

**- పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి**



పులివెందుల కదిలించే వార్త మే 1

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోనిరోటరీ పురం, చెన్నారెడ్డి కాలనీ ల్లో పెండింగ్ రోడ్లను, డ్రైనేజీ పనులను పూర్తి చేయడానికి దాదాపు 80 లక్షల తో కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగింది,వైసీపీ కౌన్సిల్ తీర్మానం లో అప్రూవల్ అయిన పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి ఇంజనీరింగ్ అధికారులను ఇంకా నియమించకపోవడం బాధాకరం అని పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఒకటో తేదీ ఠంచనుగా పెన్షన్ ఇచ్చే వ్యవస్థ కు శ్రీకారం చుట్టింది వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, కూటమి ప్రభుత్వం ఇంతవరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేసిన దాఖలాలు లేవు,అని,మున్సిపాలిటీలో నీటి సరఫరా వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ అనేది నిరంతర ప్రక్రియ, అధికారం లో కి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఏ సమస్య వచ్చిన ఇంకా వైసీపీ పై బురద చల్లడం కొందరికి అలవాటు అయిపోయింది అన్నారు.చంద్రబాబు మూడు ధపాలు ముఖ్యమంత్రిగా అయిన కుప్పం లో ఈ రోజుటికి త్రాగు నీటి సమస్య ఉందంటూ మహిళలు బయటకు వచ్చి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అవగాహన లేమి తో కొందరు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు దాటినా పులివెందుల మున్సిపాలిటీ కి ఒక్క రూపాయి నిధులు కూడా ఇచ్చిన పాపాన పోలేదు అని హితువు పలికారు.

# ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.





వేంపల్లె కదిలించే వార్త మే 1

కడప జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కుంటుమల్ల పాండురంగ,టిడిపి నేత దేవర్ల చంద్రశేఖర్రెడ్డి.వేశీపల్లె కుంటుమల్ల పాండురంగ, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాశీగే),అధ్వరాయంలో వేశీపల్లె లోని తల్లి శెట్టి సుబ్రహ్మణ్యం జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ నందు కడప జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు, ఈ కార్యక్రమంనీ కుంటుమల్ల పాండురంగ, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి, పాల్ దినేష్ ప్రారంభించారు, ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ కు జిల్లా స్థాయి నుండి 36 టీములు వచ్చాయని ప్రతిరోజు రెండు టీములకు మ్యాచ్ జరుగుతుందని గెలిచిన వారికి మొదటి బహుమతి 100000,రెండవ బహుమతి 50000 అందజేసినట్లు తెలిపారు. అలాగే యువత అంత క్రిడా రశీగంలో జిల్లా స్థాయి కాకుండ రాష్ట్ర స్థాయిలో క్రిడాను ముందు కు సాగాలి అని చెప్పారు,ఈ కార్యక్రమాం లో శబరి, చిన్న త్థాజ్,విష్ణు, బాబా,మథర్స వల్లి,గంగాధర్ రెడ్డి, అల్తాఫ్, బాషా, గంగాధర్, ఇమ్రాన్ లు పల్గొన్నారు.

# అర్థమైందా వర్మ సార్

**- చంద్రబాబు నాయుడు మాటలు అర్థం అయ్యాయా వర్మ సార్.**

**- కూటమినేతలు కలిసి ఉంటేనే కళదుసుఖం అంటున్న జనసేన నాయకులు.**



వేంపల్లె కదిలించే వార్త మే 1

జనసేన పార్టీ పులివెందుల ఇంచార్జ్ డాక్టర్ హరీష్ నేతృత్వంలో జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు మాట్లాడుతూ ఇప్పటికైనా అర్థమైందా వర్మ సార్,అర్థం చేసుకొని కలిసిమెలిసి ఉండండి. ఫ్లెక్సీలు దగ్గర,కుర్చీల దగ్గర, ఫోటోల దగ్గర ఇదే మీ చిల్లర రాజకీయం అధికారంలో ఉన్నాం కదా అని తల పొగరుగా పోతే నష్టపోయేది మీరే అన్న చంద్రబాబు. చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లోకేష్ ఎలాగ ఉన్నారో మన కూటమి పార్టీ కూడా అలాగే ఉందాం అని మాట్లాడారు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నప్పుడు అన్ని మార్గాలు మూసివేసినప్పుడు పవన్ కళ్యాణ్ రోడ్డు మార్గాన వస్తుంటే అప్పటి ప్రభుత్వం అడ్డంకులు ఏర్పరిచి అతనిని వెళ్ళనీయకుండా చేయాలని ఉద్దేశంతో ఆపివేసింది. అయినా కూడా పట్టు వదలని విక్రమార్కుల్లా పవన్ కళ్యాణ్ రోడ్డుపైనే బైఠాయించి రోడ్డుకి అడ్డంగా నిలబడి ఎందుకు వెళ్ళనీరో చూద్దామని ఒక దృఢ సంకల్పంతో పోరాడి చంద్రబాబు నాయుడుని కలిశారు. కలిసిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఓట్లు చీలకూడదని ఉద్దేశంతో టిడిపి బిజెపితో పొత్తుకు ఒప్పుకున్నారు. తర్వాత లోకేష్ కు ఒక అన్నలాగా ఉంటానని మాట ఇచ్చారు. అన్న విధంగానే లోకేష్ చంద్రబాబు పవన్ కళ్యాణ్ బాగా అన్నదమ్ముల కంటే ఎక్కువగా కలిసిమెలిసి ఉన్నారు. ఈ సభాముఖంగా టిడిపి బిజెపి నాయకులకు మేము చెప్పేది ఒక్కటే అందరం కలిసి మెలిసి ఉందాం. పైన మన నాయకులు ఎలా అయితే కలిసున్నారో మనము కూడా ఎలాంటి ఈర్ష్య, అసూయలు లేకుండా కలిసి మెలిసి ఉందాం. రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు మోగుతాయి. అలాగే మన పార్టీలు మనము కలిసి ఉంటే రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుంది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుధీర్ రెడ్డి, దేవా, శ్యామ్,ఇడుపులపాయ జయచంద్ర,థామస్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఐ టీ ఐ సీట్ల కు దరఖాస్తు చేసుకోండి.

**- ఐటిఐ ప్రిన్సిపల్ ప్రసాద్ రావు .**



వేంపల్లె కదిలించే వార్త మే 01వేంపల్లెలోని శ్రీ కందుల ఓబుల్ రెడ్డి చారిటబుల్ ఐ టీ ఐ లో 2026-27విద్యా సంవత్సరం లో అడ్మిషన్స్ పొందడానికి ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పీవీయస్ వి.ప్రసాదరావు ఒక ప్రకటన లో కోరారు. ఐ టి ఐ లో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్,డ్రాట్సమెన్,సివిల్,డీజిల్ మెకానిక్ మరియు వెల్డర్ కోర్స్ కలవని తెలిపారు. 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు తో పాటు ఫెయిల్ అయిన వారికీ అవకాశం కలదని తెలిపారు. ఎలక్ట్రీషియన్,ఫిట్టర్,డ్రాట్సమెన్,సివిల్ కోర్సులు రెండు సంవత్సరాల కోర్స్ లు అని డీజిల్ మెకానిక్ ఒక సంవత్సరం కోర్స్ అని వీటికి పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు అర్హులు అని వెల్డర్ కోర్స్ కు 10ఫెయిల్ అయిన 8వ తరగతి పాస్ అయిన విద్యార్థులు అర్హులు అని తెలిపారు.ప్రభుత్వ నిబంధనలు మేరకు ఫీజు వుంటాయని ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఇతర వివరాలు కు ఐ టీ ఐ లో సంప్రతించాలని తెలియజేశారు.

# ప్రకృతి ప్రతాపంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోండి

**- జిల్లా కలెక్టర్ కి ఎంపీ అవినాష్ రెడ్డి వినతి**



పులివెందుల కదిలించే వార్త మే 1

పులివెందుల నియోజకవర్గంలో అకాల వర్షం, ఈదురు గాలుల ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలనిజిల్లా కలెక్టర్ కి పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి కోరారు. గురువారం రాత్రి పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలకు మరియు ఈదురు గాలులకు అరటి, మామిడి పంటలు భారీగా దెబ్బతిని రైతాంగం తీవ్ర నష్టాన్ని చవిచూస్తోందని ఈ తీవ్ర నష్టంపై పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ కి తెలిపి, నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం తరుపున నష్టపరిహారం అందించాలని, వెనువెంటనే హార్టికల్చర్, రెవిన్యూ అధికారులకు పంట నష్టం తీవ్రతను క్షేత్రస్థాయి లో పరిశీలించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందచేయాలని కోరడం జరిగింది.దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులకు పంట నష్టం అంచనాలు సేకరించమని ఆదేశాలు జారీ చేశామని ఎంపీకి తెలియజేశారు.

# శ్రమ జీవుల త్యాగాలను స్మరించుకుంటూ వారిని గౌరవిద్దాం

**- హమాలీల సన్మానం నిర్వహించిన తోగుట్ల రామచంద్రారెడ్డి**



పులివెందుల కదిలించే వార్త మే 1

మే డే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా వ్యవసాయ మరియు నిర్మాణ రంగాలలో కష్టపడే హమాలీలు, కార్మికులు మరియు శ్రమజీవులను సేవలను గుర్తించి శాలువాలతో సన్మానించడం గొప్ప సాంప్రదాయమని తోగుట్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం రెడ్డి నివాసంలోగాంధీజీ హమాలీ అసోసియేషన్ ప్రెసిడెంట్ తూగుట్ల రామచంద్రారెడ్డి , తుగుట్ల మధుసూదన్ రెడ్డి హక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలోహమాలీలకు గౌరవప్రదంగా సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రమతో ఈ ప్రపంచాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న శ్రామిక శక్తికి 'మే డే' వందనం, తమ రక్తాన్ని చెమటగా మార్చి, దేశ నిర్మాణానికి తోడ్పడుతున్న ప్రతి కార్మికుడికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలుపుతూ కార్మిక కర్షకులకు మే డేశుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లెం శ్యామ్ వల్లెపు శివరాం నిఖిల్ షేక్ అక్రమ్ ,చంటి,రామాంజనేయులు ఏసయా చింతన్న నాగార్జున చిన్న వేరయ్య కుళాయిప్ప చింతన్న గోపాల్ పరమేశ్వర్భాస్కర్ శామ్యూల్ చంటయ్యాకుళాయిప్ప వినోదకుమార్ లక్ష్మినారాయణ రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# వాహన దారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి.

**- ఎస్ఐలు తిరుపాల్ నాయక్, తాయర్ హుసేన్.**



వేంపల్లె కదిలించే వార్త మే 1

వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ లు తిరుపాల్ నాయక్, తాయర్ హుసేన్ లు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు, ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం వారు వాహనదారులకు పలు సూచనలు, సలహాలు జారీ చేశారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని అన్నారు. వాహనాల వెంట రికార్డులు తప్పని సరిగా ఉంచుకోవాలని అన్నారు. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు, అలాగే ప్రతి వాహనంపై పాత చలానాలు ఏమైనా ఉన్న యెడల త్వరగా వాటిని క్లియర్ చేసుకోవాలి అని హెచ్చరించారు, లేనిచో వారికి 1000 రూపాయలు ఫైన్ విధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాని స్టేబుళ్లు శ్రీనాద్ రెడ్డి, రఘునాథరెడ్డి, రామునాయక్, వెంకటేష్ పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాలి

**- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు.**



వేంపల్లె కదిలించే వార్త మే 01

కార్మికుల హక్కుల కోసం ప్రతి కార్మికుడు పోరాటం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు పేర్కొన్నారు. మేడే సందర్భంగా శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో కార్మిక జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ప్రతి ఎడాది మే 1న జరుపు కొంటారని చెప్పారు. కార్మికుల హక్కులు, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు, విజయాలు గుర్తుగా మే డే నే జరుపుకొంటున్నట్లు తెలిపారు. 1886లో అమెరికాలోని చికాగోలో 8 గంటల పని దినం కోసం జరిగిన ఉద్యమానికి పునాది అన్నారు. కార్మికుల శ్రమను గౌరవించడం, హక్కులను కాపాడు కోవడం, శ్రమ దోపిడికి వ్యతిరేకంగా చైతన్యం కల్పించడమే మేడే ఉద్దేశమని తెలిపారు. కార్మిక శక్తి లేనిదే సమాజ పురోగతి లేదన్నారు. శ్రామికులు అందరికి సంఘీభావం తెలిపే పండుగ మేడే అన్నారు.

# ఆర్ జీ యూ కే టి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల.




వేంపల్లె కదిలించే వార్త మే 01 రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ)లో ఆరేళ్ల సమీకృత బీటెక్ కోర్సులో ప్రవేశాల కోసం శుక్రవారం (మే 1) నోటిఫికేషన్ విడుదలైంది. పదో తరగతి ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేస్తూ అడ్మిషన్ల ఛైర్మన్ మరియు యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. మధు మూర్తి సౌజన్యంతో, అడ్మిషన్ల కన్వీనర్ డా. అమరేంద్ర కుమార్. సంద్ర ఈ షెడ్యూల్ను ప్రకటించారు.

### ప్రవేశాల షెడ్యూల్,దరఖాస్తుల స్వీకరణ:

మే 1 నుండి మే 30, 2026 వరకు ఎంపిక జాబితా విడుదల: జూన్ 12, 2026 తరగతుల ప్రారంభం: జూలై 1, 2026 గత విద్యా సంవత్సరంలో జూలై 15 నుంచి తరగతులు ప్రారంభమైనప్పటికీ, ఈసారి 15 రోజుల ముందుగానే అంటే జూలై 1 నుంచే పీయూసీ-1 తరగతులను ప్రారంభించాలని విశ్వవిద్యాలయం నిర్ణయించింది. పాత విద్యార్థులకు జూన్ 29 నుంచే 2026--27 విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నందున, కొత్త విద్యార్థులు కూడా వారితో కలిసి చదువును కొనసాగించేలా ఈ మార్పు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆర్ జి యూ కె టీ వెబ్సైట్ లేదా ఏపీ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అడ్మిషన్ల కన్వీనర్ సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిన ఉత్తీర్ణత శాతం.

వేంపల్లె కదిలించే వార్త మే 01

రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వేంపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గింది. గతం కంటే ఈ సారి ఉత్తీర్ణత శాతం తగ్గడంతో విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేంపల్లి లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 152 మంది విద్యార్థులు పరీక్షలకు హజరు కాగా 66 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 90 మంది ఫైయిల్ అయ్యారు. బాలుర పాఠశాలలో 41 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. అలాగే జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 154 మందికి గాను 80 మంది ఉత్తీర్ణత సాధించగా 74 మంది బాలికలు ఫైయిల్ అయ్యారు. బాలికల పాఠశాలలో 52 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే పాములూరు ఉన్నత పాఠశాలలో 14 మంది విద్యార్థులకు గాను 8 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 6 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. 57 శాతం మాత్రమే పాసైనారు. తాళ్లపల్లె పరిషత్ పాఠశాలలో 22 మంది పరీక్షకు హాజరు కాగా 14 మంది ఉత్తీర్ణత సాధించారు. 8 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. 64 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉర్దూ గురుకుల పాఠశాలలో 61 మంది విద్యార్థులకు గాను 53 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 8 మంది ఫెయిలయ్యారు. 87 శాతం ఉత్తీర్ణత వచ్చింది. ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 71 మందికి గాను 33 మంది మాత్రమే విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో 46 శాతం ఉత్తీర్ణత వచ్చింది కాని రామిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో మాత్రం ఫలితాలు 97 శాతం వచ్చాయి. ఇందులో 34 మంది పరీక్షకు హాజరు అవ్వగా 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మిగతా ప్రభుత్వ పాఠశాలలతో పోలిస్తే రామిరెడ్డి పల్లె ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు హర్షం వెలుగుచ్చారు. మిగతా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గడంతో ఆయా పాఠశాలలో చదివిన విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతం కంటే ఈసారి ఉత్తీర్ణశాతం తగ్గడంతో ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయుల తీరుపై పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ఉత్తీర్ణశాతం తగ్గడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రయివేటు పాఠశాలలోనే పదోవ తరగతిలో మెరుగైన ఫలితాలు వచ్చాయి.

## కమల్ అమృత్ వాణి- 122 శ్లోకం

ప్రేమవాక్యప్రయోగేన శత్రురపి మిత్రతాం ప్రజేత్ ।
కఠోరవచనం నిత్యం స్నేహభంగకరం భవేత్ ॥

తాత్పర్యం. ప్రేమతో మాట్లాడితే శత్రువు కూడా మిత్రుడవుతాడు. కఠిన మాటలు సంబంధాలను చెడగొడతాయి. మృదువైన మాటలు హృదయాలను గెలుస్తాయి. మాటలలో మాధుర్యం ఉండాలి. ప్రేమే బంధాలను బలపరుస్తుంది. కోపం దూరాన్ని పెంచుతుంది. సౌమ్యత జీవన సౌందర్యం. మాటలే సంబంధాలకు పునాది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'



## డిజిటల్ డోర్ నెంబర్లతో ప్రజల ముంగిటికే అన్ని సౌకర్యాలు. ఇన్చార్జి కమిషనర్ శారదా దేవి.




తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 1 మే

తిరుపతిలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందిస్తున్న డిజిటల్ డోర్ నెంబర్లతో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను వారి ముంగిటికే అందిస్తున్నట్లు నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. క్యూఆర్కోడ్ తో అనుసంధానమైన డిజిటల్ డోర్ నంబర్ల ఏర్పాటు పై కచ్చాపి ఆడిటోరియం లో నోడల్ ఆఫీసర్స్, మాస్టర్ ట్రైనర్లకు శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ అనంతపురం రీజియన్ పరిధిలోని 36 మున్సిపాలిటీ లకు సంబంధించిన ప్రతినిధులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న క్యూఆర్ కోడ్ డోర్ నెంబర్ల వలన ప్రజలందరికీ ఎంత మేలు జరుగుతుంది అన్నారు. దీని వలన ప్రజలకు సంబంధించిన అన్ని సేవలు వారి ముంగిటికే అందే అవకాశం ఉందన్నారు. నోడల్ ఆఫీసర్లు, మాస్టర్ ట్రైనర్లు ప్రతి యు ఎల్ బి లో చక్కగా పనిచేసి మంచి ఫలితాలు వచ్చేలా రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమం లో సిడిఎంఏ కార్యాలయం అధికారులు చంద్రమౌళి రెడ్డి, ప్రవీణ్, మేఘన, డిసిపీ ఖాన్, ఏసీపీ పార్వతిప్రియ, వివిధ మున్సిపాలిటీ లకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతి మాజీ ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీ చదలవాడ కృష్ణమూర్తి



తిరుపతి కదిలించే వార్త 1 మే

తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే నివాసం దగ్గర జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్, కలియుగ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో చదలవాడ కృష్ణమూర్తి మరెన్నో జన్మదినాలు సంపూర్ణ ఆరోగ్యంగా జరుపుకోవాలని కోరుతున్నాము కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ సభ్యులు తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, పురోహితుడు సురేష్ స్వామి, లోక ప్రభాకర్ నాయుడు, చెన్నూరు సుబ్రహ్మణ్యం దన కుమార్ రెడ్డి , వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కార్మికులు మే డే స్ఫూర్తితో తమ హక్కుల సాధనకై ఉద్యమించాలి (ఏఐటియుసి)

**- సంపద సృష్టించే శ్రమజీవుల దినం మే డే**




కడప మే 1 కదిలించే వార్త

ప్రపంచ కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన 140వ మే డే కడప నగరంలోని కె ఎస్ ఆర్ ఎమ్ ఆటో స్టాండ్, వినాయక ఆటో స్టాండ్, సివిల్ సప్లై కార్యాలయం వద్ద ఏఐటియుసి నగర అధ్యక్షులు పగడపూల మల్లికార్జున ఏఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పగడపూల మల్లికార్జున మాట్లాడుతూ, కార్మికుల హక్కుల సాధనలో మే డే చారిత్రక ప్రాధాన్యత కలిగినదని, కార్మిక వర్గం ఐక్యంగా పోరాడితేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి. పాత కార్మిక చట్టాలను కొనసాగించాలనీ, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ వర్కర్స్ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలనీ, భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్ వెంటనే విడుదల చేయాలనీ, ఆటో, హమాలీ, వీధి వ్యాపారస్తులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలినీ,స్వచ్ఛభారత్ కార్మికులను, పారిశుధ్య కార్మికులుగా గుర్తించాలానేటువంటి అంశాలపై ప్రత్యేక దృష సారించాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను బలహీనపరచే విధానాలను వ్యతిరేకిస్తూ, కార్మికుల సంక్షేమమే దేశ అభివృద్ధికి మూలస్తంభమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ, వెంకటరమణ, శివరామ్, హనుమంతు, శ్రీనివాసులు, ప్రతాప్ నిత్య పూజయా, సుధాకర్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నాయుడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మొలకల పౌర్ణమి వేడుకలు



**సింహాద్రిపురం కదిలించే వార్త మే1**

సింహాద్రిపురం గ్రంథాలయ సమీపాన కొలువైయున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద శుక్రవారం మొలకల పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ గత 12 రోజుల క్రితం 12 ధాన్యాల పేరిట మహిళలు యువతులు ధాన్యాన్ని సేకరించారు. వీటిలో ఏ పంట పుష్టిగా ఏపుగా వస్తుందో ఆపంటను ఖరీపులోసాగు చేయడం అనవాతిగా వస్తుంది ఇలా 12 రోజులపాటుప్రత్యేకపూజలు జరపడం భూమాత గౌరమ్మ లను కీర్తిస్తూపాటలు ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుభ సాయంకాలం మొలకలకుంపట్లు ను డప్పు వాయిద్యాల నడుమ మహిళలు యువతులుప్రదర్శనం తో వెళ్ళి ఆలయాల వద్ద విశేష పూజలు నిర్వ హించి కుంపట్లు ఉంచారు . వాటిలో భాగంగా భక్తుల సహాయ సహకారాలతో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సింహాద్రిపురం మండల పరిధిలోనిగురజాల లో రెండు ప్రాంతాల లోవేర్వేరుగా మొలకల పౌర్ణమి వేడు కలను భక్తి శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు పంపిణీ. టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి



**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 1** మేతిరుపతిలో నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరా నగర్ లో శుక్రవారం ఉదయం ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లను టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, గ్రీనరి అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, రెవిన్యూ అధికారి సేతుమాదవ్, ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరస్తున్నదని తెలిపారు. అందులో భాగంగానే ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లను ఉదయాన్నే టంచన్ గా అందిస్తున్నామని తెలిపారు. పేదలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు రాష్ట్రంలో సంక్షేమనికి పెద్దపీట వేసి అమలు చేస్తున్నారని తెలిపారు. సుమారు 20లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చారని తెలిపారు. యువతను ప్రోత్సహిస్తూ జాబ్ క్యాలెండర్ రూపొందించారని తెలిపారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్వర్ణ వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.

**- పెట్టుబడిదారుల ప్రయోజనాలకు కోసం**
**- కార్పొరేటు శక్తుల లాభాల కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది.**
**- కార్మికుల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి..**
**- షేక్ మక్బూల్ బాషా పిలుపు**



**కడప మే 1 కదిలించే వార్త** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సుదీర్ఘకాలంగా కార్మికులు ఆందోళన నేపథ్యంలో కార్మికులందరూ ఐక్యంగా రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని శుక్రవారం మేడే సందర్భంగా మార్కెట్ యార్డ్ వద్ద రాయలసీమ ట్రేడ్ యూనియన్ జెండాను ఆవిష్కరించినా సందర్భంగా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి షేక్ మక్బూల్ బాషా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగాఆయన అన్నారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారుల ప్రయోజనాలకు కార్పొరేటు శక్తుల లాభాలు చేకూర్చడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది అన్నారు. నేడు జాతీయ వ్యవసాయం మార్కెట్ ముసాయిదా పత్రం ద్వారా రద్దయినా..చట్టాలలోని అంశాలను ముందుకు తెస్తూ, రైతాంగం పై దాడి చేస్తున్నది.స్వదేశీ, విదేశీ, బడా కార్పొరేట్ సంస్థలకు కట్టపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ విధానాల ఫలితంగా ఏటా పదివేల మంది రైతులు ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. వాటి సవరణకు కనీసం మద్దతు ధర చట్టం తేవాలని, అనేక సార్లు విజ్ఞప్తి చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్పొరేటర్ శక్తులకు, లక్షల కోట్ల రూపాయలు వివిధ ట్యాక్సీ ల పేరుతో రద్దు చేస్తున్నది. ప్రభుత్వం రైతాంగానికి మాత్రం రుణమాఫీ చేయడానికి చేతులు రావడం లేదు అని ఆయన అన్నారు. అందుకే ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ విధంగా పోరాటాలు చేసి మన హక్కులను మనం సాధించుకున్న రోజే నిజమైన ప్రపంచ కార్మిక దినోత్సవం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ టి యు జిల్లా నాయకులు ఖాసిం మార్కెట్ యార్డ్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# టి యు సి సి ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు.




**కడప మే 1 కదిలించే వార్త**

ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ (టీయూసీసీ) కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కడప నగరంలోని ఓంశాంతి నగర్లో ఉన్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో టియుసిసి జెండాను టి యు సి సి నాయకులు శేఖర్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కార్మికుల ఐక్యతకు ప్రతీకగా కేక్ కట్ చేసి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టియుసిసి నాయకులు శేఖర్, జయవర్ధన్ లు మాట్లాడుతూకార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. నేటి పరిస్థితుల్లో కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు మరింత బాధ్యతతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ చట్టాలను రద్దు చేయాలని కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని అలాగే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.అలాగే కార్మికుల ఐక్యతే వారి బలం అని, సంఘటితంగా ముందుకు సాగితేనే హక్కులు సాధ్యమవుతాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టియుసిసి నాయకులు సగిలి రాజేంద్రప్రసాద్ బాలు అఖిల్ అంజి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిస్ట్రీ- బ్రాండెడ్ జువెలరీ షో...మలబార్ గోల్డ్ డైమండ్స్



**కడప మే 1 కదిలించే వార్త**

కడప నగరంలోని మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూం ఆధ్వర్యంలో నేటి నుంచి నాలుగు రోజులపాటు ఆర్టిస్ట్రి షో నిర్వహిస్తోంది. బ్రాండెడ్ జ్యువలరీలో ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శనగా ఈ ఆర్టిస్ట్రీ షో గా నిలుస్తోందని ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూప్ తెలిపారు. శుక్రవారం ఈ సందర్భముగా కడప నగరం కోర్ట్రేట్ సర్కిల్లో ఉన్న మలబార్ గోల్డ్ డైమండ్ వారి మే 1 నుంచి మే 4వ తేదీ వరకు ఈ షో ను నిర్వహించడం జరుగుతుందని, ఈ ప్రదర్శనలో బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తారు. అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో, నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకీ నిదర్శనంగా వివిధ ఆభరణాలు నిలుస్తున్నాయి.వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మలబార్ గోల్డ్ ఒ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ఈ షోని ప్రారంభించారు. ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ డైమండ్స్ బ్రాండెడ్ ఆభరణాలు, "మైన్' ధ్రువీకరించిన వజ్రాభరణాలు, అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, 'ప్రష్యా' జాతిరత్నాభరణాల కలెక్షన్స్, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, "జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ప్రదర్శనలో ఉంచారు. మహిళల మనసులు ఈ అద్భుత ఆభరణాల కలెక్షన్స్ దోచుకుంటాయనీ సమస్త ప్రతినిధులు తెలిపారు. భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 వ సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ డైమండ్స్ నేడు 445 కి పైగా షో రూమ్ లో 14 హోల్ సేల్ యూనిట్లు డిజైన్ కేంద్రాలు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ పారా ఈస్ట్ వంటి 14 దేశాలలో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉన్నదని ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో ఆరవ స్థానంలో నిలిచింది. డిలాయిట్ యొక్క గ్లోబల్ కవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్లో 19వ స్థానం కైవసం చేస్తుందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# తిరుపతి నియోజకవర్గం పల్లి వీధిలో వేషాలమ్మ దేవస్థానం టిడిపి అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, చైర్మన్ జగదీష్ జాతర పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 1 మే**

తిరుపతిలో పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ పనబాక లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె జాతర పోస్టర్ను ఆవిష్కరించి ఆలయ ఉత్సవాలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ పనబాక లక్ష్మి మాట్లాడుతూ, ఆలయ జాతరలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, భక్తి భావనతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందించే వేడుకలని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఆనందం, ఐకమత్యాన్ని పెంచుతాయని తెలిపారు. జాతర విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ మన్నార్ సుగుణమ్మ , రాష్ట్ర నాయకులు చందన స్రవంతి , నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, దంపూరి భాస్కర్ యాదవ్ , బిజీ కృష్ణ యాదవ్, పుష్పవతి , కోడూరు బాలసుబ్రమణ్యం, మన్యం శ్రీనివాసులు, రాజారం , విశ్వనాధం ఆలయ కమిటీ సభ్యులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జాతర వేడుకలపై ఆనందం వ్యక్తం చేశారు.



## ఎస్ ఎస్ సి ఫలితాలలో అన్నమయ్య జిల్లా జోన్-4 లో ప్రథమ స్థానంలో నిలవడంపై హర్షం

**- ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండంనాటిప్రశాంత్**



కడప మే 1 కదిలించే వార్త నిన్న విడుదల చేసిన పది పబ్లిక్ పరీక్షల ఫలితాలలో జోన్ ఫోర్ లో ఎనిమిది జిల్లాల్లో అన్నమయ్య జిల్లా 85.88శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో నిలవడంపై రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండంనాటి ప్రశాంత్ హర్షం వ్యక్తం చేశారు. దీని వెనుక జిల్లా సర్వోన్నత అధికారి కలెక్టర్ ప్రోత్సాహం, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే. సుబ్రహ్మణ్యం నిరంతర పర్యవేక్షణ హెడ్మాస్టర్లు, టీచర్లు,విద్యార్థుల కృషి వలనే ఇది సాధ్యమైందని వారు తెలియజేశారు. స్టేట్ యావరేజ్ కంటే ఎక్కువ శాతం ఉత్తీర్ణత రావడం మరియు 595,592 లాంటి రాష్ట్రస్థాయి ర్యాంకులు అన్నమయ్య జిల్లాలో రావడం చాలా సంతోషకరమని తెలియజేశారు. ఈ సందర్భంగా రెవల్యూ షనరీ స్టూడెంట్స్ యూనియన్ తరపున జిల్లా విద్యాశాఖ అధికారి కి,హెడ్మాస్టర్లకు,టీచర్లకు, విద్యార్థులకు వారు అభినందనలు తెలియజేశారు.

## సాయుధ దళాల పరేడ్‌ను సమీక్షించిన జిల్లా ఎస్పీ

**- జిల్లా పోలీస్ వ్యవస్థలో ఏఆర్ విభాగం కీలక పాత్ర పోషిస్తుంది.**

**- సిబ్బంది ఆరోగ్యం మరియు సంక్షేమశీపై ప్రత్యేక దృష్టి. గ్రీవెన్స్ సెల్ ద్వారా సిబ్బంది సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలు.**

**- విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని స్పష్టమైన ఆదేశాలు.**



తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 1 మే

తిరుపతి జిల్లా కార్యాలయం దగ్గర ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్. ఈరోజు సాయుధ దళ పోలీసులకు గ్రీవెన్స్ సెల్ (దర్బార్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి పరేడ్‌ను తిలకించి, పనితీరు సమీక్షించారు. అనంతరం నిర్వహించిన గ్రీవెన్స్ సమావేశంలో పోలీస్ సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకుని తక్షణమె పరిష్కరించాలని సదరు అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో ఏఆర్ విభాగం జిల్లాకు వెన్నుముక్క లాంటిదని, క్రమశిక్షణతో పనిచేస్తారు అని తెలిపారు. మెడికల్ పరంగా ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల ద్వారా తెలియజేయాలని, పోలీస్ శాఖ సిబ్బంది సంక్షేమం విషయంలో ఎప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో కూడా ఇదే క్రమశిక్షణను కొనసాగించాలని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మరోసారి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ వెంకట్రావు. (పరిపాలన), శ్రీ శ్రీనివాసరావు (సాయుధ దళం), డిఎస్పి చంద్రశేఖర్ .ఏఓ శ్రీ సురేష్ కుమార్ మరియు ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోవిందరాజస్వామివారి పొన్నకాల్వ ఉత్సవం



తిరుపతి కదిలించే వార్త ఒకటి మే

తిరుపతిలో గోవిందరాజు స్వామి చిత్రాపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గోవిందరాజస్వామివారి పొన్నకాల్వ ఉత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 3 గంటలకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి, శ్రీ కృష్ణస్వామి, శ్రీ ఆండాళ్ అమ్మవారు, సేనాధిపతి వారు వేర్వేరు తిరుచ్చిలపై ఊరేగింపుగా బయలుదేరి తనపల్లి రోడ్డులోని పొన్నకాల్వ మండపానికి చేరుకున్నారు. అక్కడ ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. ఆ తరువాత అలంకరణ, సేవాకాలం, సాత్తుమొర చేపట్టారు. సాయంత్రం 4.30 నుండి 5.30 గంటల వరకు పొన్నకాల్వ మండపంలో ఊంజల్ సేవ నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు అక్కడినుండి బయలుదేరి తిరుచానూరు సన్నిధి వీధిగుండా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం ముందుకు చేరుకునే సమయంలో అక్కడ మహద్వారం యొక్క ఒక తలుపును మూస్తారు (శ్రీ పద్మావతి అమ్మవారు తన బావగారైన శ్రీ గోవిందరాజస్వామివారిని మూసిన తలుపుచాటు నుంచి చూస్తుంది అని ఐతిహ్యం). తరువాత తిరుచానూరు నుంచి ఊరేగింపుగా శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి చేరుకోవడంతో పొన్నకాల్వ ఉత్సవం ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్.శాంతి, ఏఈవో శ్రీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్లు శ్రీ చిరంజీవి, శ్రీ శేషగిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ ధనంజయ, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టెన్త్ టాపర్ సనా ఆఫ్రాను అభినందించిన కుటుంబ సభ్యులు...



పులివెందుల కదిలించే వార్త మే 01

పదో తరగతి ఫలితాలలో 600 మార్కులకు 594 మార్కులు సాధించి పులివెందుల టౌన్ ఫస్ట్ గా విజయం సాధించిన ఎస్ జె సనా ఆఫ్రా కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి బంధుమిత్రులు ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు సనా సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తల్లి యాస్మిన్, తండ్రి చాంద్ బాషా , నానమ్మ వాహిద మిఠాయి తినిపిస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించడం జరిగింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కుటుంబానికి,పులివెందుల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు. సనా ఆఫ్రా మాట్లాడుతూ తన విజయానికి తల్లి తండ్రుల ప్రోత్సాహం అలాగే ఉపాధ్యాయుల సలహాలు సూచనలు ఎంతో తోడ్పడ్డాయని భవిష్యత్తులో నీట్ లో టాప్ ర్యాంక్ సాధించి ఢిల్లీ ఎయిమ్స్ లో మెడిసిన్ సీటు సాధించడమే తన తదుపరి లక్ష్యం అని పేర్కొంది.

## అడుగంటిన భూగర్భ జలాల రీఛార్జ్‌కు బీటెక్ రవి శ్రీకారం: క్షేత్రస్థాయిలో భగీరథ ప్రయత్నాన్ని పర్యవేక్షిస్తున్న మారెడ్డి జోగిరెడ్డి





లింగాల కదిలించే వార్త మే 1

లింగాల మండలం గుణకనపల్లె గ్రామంలో భూగర్భ జలాల పునరుద్ధరణే లక్ష్యంగా పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఒక అద్భుతమైన సంకల్పంతో ముందుకు వచ్చారు. తన సొంత నిధులను వెచ్చించి గ్రామంలో కొత్తగా బోర్లను వేయించిన ఆయన, ఆ బోర్ల నుండి పైపులైన్ల ద్వారా నీటిని మళ్లించి, గ్రామంలో అడుగంటిపోయిన ఖాళీ బోర్లలోకి ఆ నీటిని నింపి భూగర్భ జలాలను రీఛార్జ్ చేసే బృహత్తర పనులకు శ్రీకారం చుట్టారు. ఈ వినూత్న ప్రక్రియ ద్వారా ఎండిపోయిన బోర్లు మళ్లీ జలకళను సంతరించుకోవడమే కాకుండా, గ్రామస్తుల నీటి కష్టాలు శాశ్వతంగా తీరనున్నాయి. ఈ అభివృద్ధి పనులను తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి , కూటమి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. రైతుల మేలు కోరి, భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు బీటెక్ రవి గారు తన సొంత ఖర్చుతో చేపట్టిన ఈ చొరవపై గుణకనపల్లె గ్రామస్థులు మరియు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ అభ్యున్నతి కోసం ఆయన చూపిస్తున్న ఈ చిత్తశుద్ధి నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని రైతులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ,అభిలాశ్ యాదవ్ రైతులు, ప్రజలు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

**- ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలి.**

**- మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.**

**- 140వ మే డే దినోత్సవ వేడుకల్లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్.**



కడప మే 1 కదిలించే వార్త కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను సవరించి ఎనిమిది గంటల పని విధానాన్ని 10 నుండి 12 గంటలకు పెంచే కుట్రలు మానుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. స్థానిక ఎర్రముక్కపల్లె సర్కిల్ నందు 140 వ మే డే దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏ ఐ టి యు సి జెండాను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ ఆవిష్కరించడం జరిగినది. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యు. మరియమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బాల కుళాయమ్మ, నగర ప్రధాన కార్యదర్శి బి శాంతమ్మ కట్ చేసి ఆశాల కోర్కెల దినాన్ని నిర్వహించటం జరిగింది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో గుంటి వేణుగోపాల్ మాట్లాడుతూ 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు రక్తం చిందించారని ఆ పోరాటాల ఫలితంగా నేడు మనం ఎనిమిది గంటల పని విధానాన్ని అనుభవిస్తున్నామని ఆ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం మే 1వ తేదీన ప్రపంచ కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను సవరించి ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలనుండి 12 గంటలకు పెంచే కుట్రలు చేస్తున్నాయని రాత్రి వేళలో మహిళలు పని చేయాలని చెబుతున్నాయని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పేరుతో శాశ్వత ఉద్యోగాలను తొలగిస్తున్నారని కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, శాశ్వత ఉద్యోగాల నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు , పిఎఫ్, ఈఎస్ఐ గ్రాడ్యుటీ సౌకర్యాలు కాలరాస్తున్నారని తక్షణం వాటిని కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2006–07 ఏడు నుంచి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల విధానాలతో సుమారు 50 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను రద్దు చేశాయి అన్నారు. 3 లక్షల మంది అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజనం కార్యకర్తలకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత ,సెలవులు ఇవ్వడం లేదన్నారు. వేల సంఖ్యలో ఉన్న హమాలీ కార్మికులు, రవాణా, ఆటో కార్మికులు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ పాలకవర్గాలు పట్టించుకోవడంలేదని ఉద్యోగ భద్రత భవిష్యత్తుకు సంబంధించిన ఎటువంటి రక్షణ కూడా వారికి లేదు వృద్ధాప్యంలో వారిని ఆదుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉన్న దన్నారు. తక్షణం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు యు మరియమ్మ, నగర ప్రధాన కార్యదర్శి బి శాంతమ్మ మాట్లాడుతూ ఆశా ,అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, ఆర్పి, స్కీం వర్కర్లందరికీ ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్రపాలకవర్గ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సమస్యల పరిష్కారం కోసం మరిన్ని ఐక్య పోరాటాలు చేయడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఈ మేడే సందర్భంగా కార్మికులు ప్రమాణం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నగర నాయకులు రేణుక, పార్వతి, దుర్గ, శ్రీ లక్ష్మీ, సృజన, సునీత,శారద, మస్తానమ్మ, సావిత్రి, సుజాత, చిన్నక్క, అనిత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడపలో మిన్నంటిన 'సీపీఎస్ రద్దు మహాసంకల్ప గర్జన'

**- వాజ్ పేయి సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ..**

**- ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఉద్యోగ నేతలు**




కడప, మే 1 కదిలించే వార్త

ముఖ్యమంత్రి పీఠం ఎక్కకముందు ఇచ్చిన హామీని ప్రభుత్వం తక్షణమే నిలబెట్టుకోవాలని, సీపీఎస్ (సీపీఎస్ ) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఒపీఎస్ ) పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కడప నగరంలో "సీపీఎస్ రద్దు మహాసంకల్ప గర్జన" కార్యక్రమం హోరెత్తింది. ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేలాది మంది ఉద్యోగులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. నగరంలోని వాజ్ పేయి సర్కిల్ నుండి కొత్త కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర స్థాయి నేతలు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సీపీఎస్ రద్దు చేయాలి. ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తాత్సారం చేయడం తగదన్నారు. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే తక్షణమే సీపీఎస్ రద్దుపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఓట్ల బదిలీలో ఉద్యోగుల పాత్ర మరువద్దన్నారు. రాష్ట్ర అధ్యక్షులు బాజీ పఠాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ సంఘాలు నియోజకవర్గాల వారీగా కృషి చేసి ఓట్లను మళ్లించాయని గుర్తు చేశారు. అధికారం చేపట్టి రెండేళ్లు గడుస్తున్నా కాలయాపన చేయడం ఉద్యోగులను వంచించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరచేతిలో వైకుంఠం చూపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఎన్నికల ప్రచారంలో కమ్మని మాటలు చెప్పి, గద్దెనెక్కిన తర్వాత ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. బకాయిల చెల్లింపులో ప్రభుత్వం విఫలమైందిన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు, పీఆర్సీ (పిఆర్సీ), డీఏలు, సరెండర్ లీవుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఇది క్షమించరాని నేరమని మండిపడ్డారు. మాట తప్పడం పాలకులకు ఆనవాయితీగా మారిందన్నారు. ఎస్.ఆర్. వెంకట జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం వారం రోజుల్లో రద్దు చేస్తామని ఐదేళ్లు గడిపేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో పయనించడం శోచనీయమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వం కళ్ళు తెరవాలి: ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగుల్లో ఉన్న వ్యతిరేకత ను చూసి ఈ ప్రభుత్వం వెంటనే కళ్ళు తెరిచి సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్ధరణ చేయకపోతే మూల్యం చెల్లించవలసిన పరిస్తితి వస్తుందని,సీపీఎస్ రద్దు కోసం చిత్త శుద్ధితో మా సంఘం పోరాడుతుంది అని ఆయన తెలిపారు. అందరికి ఒకటే పెన్షన్ ఉండాలి. బి టి ఏ రాష్ట్ర అధ్యక్షులు శివార్జున ఒకటే సర్వీస్ కి ఒకటే పెన్షన్ ఉండాలి బీటీఏ రాష్ట్ర అధ్యక్షులు మేకల శివార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాలేల రామాంజనేయులు, రాష్ట్ర రీ డ్రెసీల్ కమిటీ ఛైర్మన్ రామ్ భూపాల్ రెడ్డి , రామ నరసింహ , కడప జిల్లా అధ్యక్షులు అంకిరెడ్డిపల్లి మదన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. హరేంద్ర, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చీరల కిరణ్ , ఎస్ టి ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల శ్రీనివాసులు ఈ చంద్రశేఖర్ గంగరాజు లతో పాటు గుంటూరు, సత్యసాయి, నంద్యాల, అనంతపురం, నెల్లూరు, అల్లూరి సీతారామరాజు, కడప జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భారీ సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ముఖ్య డిమాండ్: "అందరికీ ఒకే పెన్షన్" విధానం అమలు కావాలని, తక్షణమే సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని సభ ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది.

## మెకానిక్ సోదరులకు అండగా కూటమి ప్రభుత్వం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



తిరుపతి రూరల్ కదిలించే వార్త 1 మే

తిరుపతి నగరంలోని శ్రీ బాలాజీ టు వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ: మెకానిక్ యూనియన్ సభ్యుల చిరకాల కోర్కికైన సొంత భవనం (యూనియన్ హాల్) ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడి, దాదాపు 10 నుండి 15 సెంట్ల స్థలాన్ని కేటాయించేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి మెకానిక్ షాపు వద్ద "మద్యం సేవించి వాహనం నడపరాదు", "సైలెన్సర్ల మార్పులు చేయరాదు"లి వంటి అవగాహన బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. యువత మితిమీరిన వేగంతో ప్రాణాలు కోల్పోతున్న ఘటనల పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, మెకానిక్ సోదరులు కస్టమర్లకు రోడ్డు భద్రతపై కౌన్సెలింగ్ ఇవ్వాలని కోరారు. తాను చిన్నప్పటి నుంచి తనకు బైక్ మక్కువ ఎక్కువని,మెకానిక్స్ అన్నా ఎంతో గౌరవమని, కష్టపడే కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఏ కష్టం వచ్చినా తనను సంప్రదించవచ్చని, పాజిటివ్ దృక్పథంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్, సెక్రటరీ హరిప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ కె. చందు, ట్రెజరర్ యస్. షఫీ మరియు జాయింట్ సెక్రటరీలు బి. ఆనంద్, జాకీర్ తో పాటు పెద్ద సంఖ్యలో మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.

# మేడే పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తాం


**- స్విమ్స్ కార్మికుల దీక్షా శిబిరం వద్ద మేడే జెండా ఆవిష్కరించిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి**




తిరుపతి కదిలించే వార్త 1 మే

తిరుపతిలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా స్విమ్స్ కార్మికుల దీక్షా శిబిరం వద్ద మేడే జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మేడే ప్రాముఖ్యతను వివరిస్తూ కార్మికుల పోరాట స్ఫూర్తిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. వేణుగోపాల్ మాట్లాడుతూ---మేడే అంటే కార్మికుల హక్కుల కోసం చేసిన గొప్ప పోరాటాల గుర్తు అని తెలిపారు. 1886లో ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు చేసిన త్యాగాల వల్లే మనకు ఈ హక్కులు వచ్చాయని చెప్పారు. కానీ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ హక్కులను తగ్గించే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నాయని విమర్శించారు. స్విమ్స్ కార్మికులు చేస్తున్న పోరాటం నేటికీ 64వ రోజుకు చేరుకోవడం యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. కార్మికులే పని చేసి సంపద సృష్టిస్తారు, కానీ అదే కార్మికులను పట్టించుకోకపోవడం తప్పు అని చెప్పారు. ఆసుపత్రి నిర్మాణం, నిర్వహణలో కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడుతూ కార్మికుల్లో ఉత్సాహం నింపారు. "కార్మికుల ఐక్యతే మన బలం... కలిసి పోరాడితే గెలుపు మనదే!" అంటూ అందరినీ ఉత్తేజపరిచారు. కార్మికులు అందరూ ఒకటిగా ఉంటే ఈ పోరాటం ఖచ్చితంగా విజయం సాధిస్తుందని స్పష్టం చేశారు. ఎనిమిది గంటల పని విధానాన్ని పక్కన పెట్టి 12 గంటల పని విధానం తీసుకురావడం కార్మికుల ఆరోగ్యానికి హానికరం అని హెచ్చరించారు. కార్పొరేట్ లాభాల కోసం కార్మికులపై ఒత్తిడి పెంచుతున్నారని అన్నారు. స్విమ్స్ యాజమాన్యం వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే మేడే స్ఫూర్తితో ఈ పోరాటాన్ని మరింత బలంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం సిఐటియు ఎప్పటికీ రాజీ పడదని స్పష్టం చేశారు. మేడే అంటే పోరాటం, ఐక్యత, హక్కుల కోసం నిలబడటం అని చెబుతూ---స్విమ్స్ కార్మికుల పోరాటం మరింత బలంగా కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి. రవి, అధ్యక్షులు వి. సూరి, కోశాధికారి మారి ముత్తు, పి. వెంకటేష్, జనార్ధన్, గోపి, బి. వెంకటేష్, రాజా, కోటయ్య, మునేంద్ర, మునికృష్ణ, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అబ్బాయిల్ని పెంచడం ఎలా?




అమ్మాయిల్ని మాత్రమే కాదు, అబ్బాయిల్ని కూడా ఆత్మ విశ్వాసంతో, స్వేచ్ఛగా పెంచడం సవాలుతో కూడిన వ్యవహారమే అంటారు ప్రముఖ నటి నందితా దాస్. పుట్టినప్పటి నుంచి ఎనిమిదేండ్లు వచ్చే వరకు తన కొడుకుతో అనుభవాలను క్రోడీకరిస్తూ 'రైజింగ్ స్టార్స్' అనే పుస్తకంలో ఓ వ్యాసం రాశారు నందిత. ఇందులో బాలీవుడ్ అమ్మలు పిల్లల్ని పెంచడంలో ఉన్న సవాళ్లను చర్చించారు. "దురదృష్టవశాత్తూ మన సామాజిక నిర్మాణమే లైంగిక వివక్షను ప్రోత్సహించేలా ఉంది. బొమ్మల దుకాణాల్లోకి వెళ్తే పాపలకు, బాబులకు వేర్వేరు సెక్షన్లు ఉంటాయి. ఏ కారణంతో అయినా అబ్బాయి ఏడిస్తే.. 'అమ్మాయిలా ఏంటా కన్నీళ్లు?' అని తిట్టేస్తారు. అమ్మాయి కాస్త నిర్లక్ష్యంగా కనిపిస్తే.. 'మగరాయుడిలా ఉండొద్దు' అని తలంటుతారు. దీనికి పరిష్కారంగా.. పిల్లలకు జెండర్ సెన్సిటివిటీని పరిచయం చేయాలి. అబ్బాయిలతోనూ ఇంటి పని చేయించాలి. దీనివల్ల అమ్మాయిల్ని గౌరవించడం అలవాటు అవుతుంది. పెద్దయ్యాక పనిలో జీవితభాగస్వామికి సాయపడతారు. అనుబంధాలు బలపడతాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే పిల్లల్లో సమతూకం ఏర్పడుతుంది. పిల్లలకు పర్యవేక్షణతో కూడిన స్వేచ్ఛ ఇవ్వడమే మేలు" అంటారు నందిత తన వ్యాసంలో.

# 'కరకరలాడే బిస్కెట్లు' ఇక మీ సొంతం!



'మనం తినేవాటిలో అనేక పదార్థాలుంటాయి. అందులో మెత్తవైనా ఉండొచ్చు, గట్టివిగానూ ఉండొచ్చు. అయితే అప్పడాలు, బిస్కెట్లలో చాలామటుకు కరకరలాడే వాటినే ఇష్టపడుతుంటాం. బిస్కెట్లను తీసుకున్నట్లయితే వీటిలో కూడా చాలా రకాలుంటాయి. మనకు ఇష్టమైనటువంటి కొన్ని రకాల బిస్కెట్లలో ఈ కరకరలాడే బిస్కెట్లు తోడైతే ఆ రుచి, అనుభూతియే వేరు. మరెందుకు ఆలస్యం వాటిని గురించి ఇప్పుడు తెలుసుకుందాం!'

## కరకరలాడాలంటే..

బిస్కెట్లు మెత్తగా అవ్వకుండా కరకరలాడాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి! ప్లాస్టిక్, అల్యూమినియం డబ్బాలు, గాజు పాత్రల్లో బిస్కెట్లు, కుకీలను నిల్వచేయాలి. గాలి చొరబడకుండా పెడితే ఎక్కువరోజులపాటు క్రిస్పీగా ఉంటాయి. డబ్బాల్లో నిల్వచేసేటప్పుడు అడుగు భాగంలో రెండుమూడు వరుసల్లో టిష్యుపేపర్లు వేసి తరువాత బిస్కెట్లు పెట్టాలి. బిస్కెట్లపైన మరో రెండు వరుసల్లో టిష్యూపేపర్లు వేసి పైన బిస్కెట్లు పెట్టాలి. ఇలా నిండుగా పెట్టి గాలిచొరబడకుండా మూత పెట్టాలి. జిప్‌లాక్ పొచ్‌లలో నిల్వచేస్తే కూడా కుకీలు తాజాగా ఉంటాయి. గాలి చొరబడని డబ్బాలు, జిప్‌లాక్ పొచ్‌లను రిఫ్రిజిరేటర్‌లో పెడితే మరిన్ని రోజులు బిస్కెట్లు తాజాగా ఉంటాయి. అనుకో కుండా సరిగా నిల్వచేయనప్పుడు మెత్తబడిన కుకీలను అవెన్ లేదా ఎయిర్‌ఫ్రైయర్‌లో ఉంచి వేడిచేస్తే మళ్లీ క్రిస్పీగా మారతాయి, వీటిని కూడా నిల్వచేసుకోవచ్చు.



# టమాటాలు ఫ్రిజ్‌లో పెడుతున్నారా?



# కడిగిపారేద్దాం!



కూరగాయలు, పండ్లకు అంటిన పురుగు మందులను వదిలించేందుకు రకరకాల యంత్రాలు మార్కెట్‌లోకి వస్తున్నాయి. నిజానికి, నీటితోనే 90 శాతం శుభ్రత సాధ్యం.

కూరగాయలకు అంటిన రసాయనాలను శుభ్రం చేయడానికి ఓ చిట్కా ఉంది. ఒక గిన్నె నీటిలో నిమ్మరసం, సోడా, ఆపిల్ సిడార్ వెనెగర్ కలపాలి. ఆ ద్రవాన్ని కూరల మీద చల్లి ఐదారు నిమిషాల తర్వాత నీటితో కడిగేస్తే చాలా ప్రయోజనం ఉంటుంది. కూరగాయల పైన తొక్క తీసేయాలి అనుకున్నప్పుడు వాటిని కడగాల్సిన పన్లేదు అని చాలామంది అభిప్రాయం. తొక్క తీసేటప్పుడు వాటికి ఉన్న సూక్ష్మక్రిములు కూరగాయల మీద పరుచుకునే ప్రమాదం ఉంది. కాబట్టి తొక్క తీసేముందు కూడా కడగాల్సిందే. ఇంట్లో పెంచుకున్న, ఆర్గానిక్ పద్ధతిలో పండించిన కూరగాయలపై పురుగుమందులు లేకపోవచ్చు. కానీ బ్యాక్టీరియా తిష్ఠవేసే ప్రమాదం లేకపోలేదు. వాటినీ శుభ్రం చేయాల్సిందే. చాలామంది కూరగాయల్ని ఇంటికి తెచ్చుకున్న వెంటనే శుభ్రం చేసి సంతృప్తి పడిపోతారు. కానీ వాడేలోపు%ొా% వాటి మీద బ్యాక్టీరియా చేరే అవకాశం ఉంది. కాబట్టి ప్రతీ కూరగాయనూ వాడేముందు మళ్లీ కడగాలి. కూరగాయలో కొంతభాగం పాడైతే%ొా% అంతవరకూ తుంచేసి వండుకోవడం మనకు అలవాటు. ఇదేమంత మంచి పద్ధతి కాదు. అలాంటివాటిని పారేయడమే మేలు. చాలామందికి పచ్చికూరగాయలు తినడం అలవాటు. శుభ్రంగా కడిగిన తర్వాత కూడా మిగిలిపోయే బ్యాక్టీరియాతో అసలుకే మోసం రావచ్చు. కాబట్టి డైటీషియన్‌ను సంప్రదించి ఏ పచ్చి కూరగాయల్ని ఎలా తినాలో తెలుసుకోవాలి. వాటినే ఆరగించాలి. నిజానికి కొన్నిటిని పచ్చిగా తినడం ఆరోగ్యకరం కాదని కూడా చెబుతారు.

## మేటి మహిళ.. టేలర్ స్విఫ్ట్



టైమ్ మ్యాగజైన్ ముఖచిత్రంగా కనిపించడమే ఓ జీవితకాల విజయం, అతిగొప్ప అనుభవం. అదనంగా 'ఈ ఏటి మేటి వ్యక్తి'గా గుర్తిస్తే.. చెప్పేదేముంది? ఆ అరుదైన ఖ్యాతిని దక్కించుకున్నారు ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్. తన పన్నెండో ఏట అనుకోకుండా సంగీత ప్రపంచంలో అడుగుపెట్టిన టేలర్%ొా% ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. ఆమె గాత్రానికి లోకమంతా దాసోహమంది. అందుకు తాజా సాక్ష్యం.. టేలర్ ఈ ఏడాది మొదలుపెట్టిన 'ఎరాస్ టూర్'.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710